# ఇరువురి మనస్సు

ఉండవిల్లి మల్లిఖార్జునరావు

ముగ్ధ మనోహరంగా ఉంటుందా అమ్మాయి. చురుకైన ఆ కళ్ళు నన్ను చూసినపుడు సిగ్గుతో క్రిందికి వాలి పోతాయి. ప్రతినిత్యం మా ఇంటి ముందు నుంచి వెళ్తుంటుంది ఆ అమ్మాయి. అందం రాశిగా వెళ్తుందా అనిపిస్తుంది నాకు.

మా ఇంటి వెనుక వంద అడుగుల దూరంలో ఆ అమ్మాయి ఇల్లు. నా ప్రక్క నుంచి వెళ్తున్నప్పుడు సిగ్గుతో తలదించుకుంటుంది కాని, సాయంత్రం వాళ్ళ మేడెక్కినప్పుడు సూటిగా ఆరాధనగా నా వైపే చూస్తుంటుంది.

ఒక్కొక్కసారి ఆ అమ్మాయి ఇద్దరు ఫ్రెండ్సుతో మేడెక్కుతుంది. వాళ్ళతో నన్ను చూపిస్తూ మాట్లాడుతుంది. "అతన్నే నేను ప్రేమిస్తున్నాను" అని చెప్తుందేమో అని ఊహించుకుంటుంటాను.

ఆ అమ్మాయితో ఒక సారి చూసుకుని మాట్లాడాలని నాకు లేక పోలేదు. అంత ధైర్యమూ ఉంది. సంభాషణ ఎలా మొదలు పెట్టాలనే సందేహమే నన్నిన్నాళ్ళు ఆపింది.

ఆ అమ్మాయే మాట్లాడుతుందనుకుంటాను. నన్ను చూసేసరికి నలభై అడుగుల దూరం నుంచే తలదించుకుని నడుస్తుంటే ఇంకేం మాట్లాడుతుంది. ఇలా ఉంటే ఎప్పటికి నాతో మాట్లాడదు. నేనే మాట్లాడాలి



ఇలా రెండేళ్ళు గడిచాయి—

నిత్యం సాయంత్రం మేడెక్కి ఆ అమ్మాయిని తప్పని సరిగా చూడవలసిన పరిస్థితి ఏర్పడింది.

"మనిషి అలవాటు పడిన దాంట్లోనే సుఖాన్ని అన్వేషిస్తాడు" నేనూ అంతే నిత్యం చూడ్డానికి అలవాటుపడిన ఆ చూపుల్లోనే ఇద్దరం దగ్గరవడానికి మార్గం అన్వేషిస్తున్నాను.

"మనిషి తారసపడినపుడు మాట్లాడుకోలేని ఎన్నో విషయాలు ఉత్తరం ద్వారా తెలుపుకోవచ్చు" ఆ అమ్మాయిపై ఉత్తరం సంధించాలనే ఆలోచన వచ్చింది నాకు.

ఉత్తం చేరవేసే మార్గం ఒక్కటే. నాకు, ఆ అమ్మాయికి పరిచయమున్న ఆ 'మధు' గాడికి ఇచ్చేస్తే వాడే ఇస్తాడు.

ఆ అమ్మాయి ఇంటి దగ్గర్లోనే వాడిది పూరిపాక.

అక్షరం అక్షరంలోను నా మనస్సు ఘోషను వెల్లడించుకుని ఉత్తరాన్ని తయారు చేసి మధుని పిలిచాను.

నా దగ్గరకి వచ్చి వినయంగా చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"ఒరేయ్ ఈ ఉత్తరాన్ని ఆ అమ్మాయికివ్వాలి" అర్థిస్తున్నట్టుగా చెప్పాను. మా ఇద్దరి సంగతి తెలిసిన మధు చిర్నవ్వు నవ్వాడు.

"ఆ సంగతి నేను చూస్కుంటానండి. ఆ అమ్మాయి గారితో పరిచయం బాగా ఉందండి. వీలు చూస్కుని ప్లేను వేస్తానండి" అని నా చేతిలో ఉత్తరం తీస్కుని వెళ్ళిపోయాడు.

ఆ రోజు మేడెక్కింది రోజూలాగే నా వైపు చూపులు.

మరుసటి రోజు... ఆ మర్నాడు... ఆటు మర్నాడు... మరింక ఆ అమ్మాయి నాకు కనిపించలేదు. కనిపించినా దాక్కుని దాక్కుని నాకు దొరక్కుండా పోతుంది.

మధుని పిలిచి "ఉత్తరం ఇచ్చావా?" అని అడిగాను.

"అది ఇచ్చానండి. తీస్కున్నారండి" చెప్పాడు.

కొన్నాళ్ళు తర్వాత తెల్సింది. మా కజిన్ వనిత ద్వారా, ఆ అమ్మాయికి వనిత ఫ్రెండు. వనిత నేను అన్ని విషయాలు మనస్సు విప్పి చనువుగా మాట్లాడుకునే అలవాటు మూలంగా చెప్పింది.

మధు ఉత్తరం ఇవ్వగానే భయం వేసిందట. అందరికి తెల్సిపోయిందేమో, అందరికి చెప్పేస్తాడేమో అని, ఇంట్లో తెల్సిపోతుందని గుండెల్లో దడపుట్టి నన్ను చూడటం, దరిదాపులకు రావడం మానేసిందట.

అవును! "స్త్రీ"ది సున్నితమైన మనస్తత్వం. సమాజంలో స్వేచ్ఛగా విహరించడానికి అవకాశం లేదు. స్వేచ్ఛగా తిరిగే 'స్త్రీ'ని ఆ సమాజం చెడుగా చూడడం అంతా ఇంతా కాదు. పది మందికి తెలుస్తుందని అనుమానం వచ్చేసరికి ఆ 'స్త్రీ' సంప్రదాయపు అడుగుజాడల్లో నడవడానికి ప్రయత్నిస్తుంది. తనలో ఇష్టాన్ని కూడా అణగ ద్రొక్కుకుని మోడుగా జీవిస్తుంది" తెగించడానికి ధైర్యం చాలదు.

ఆ అమ్మాయి విషయంలోను అదే జరిగింది.

కానీ! అప్పటికే నేను మరో అమ్మాయిని ప్రేమిస్తున్నాను.


| | | |
|---|---|---|
| 5 | 10 | 3 |
| 4 | 6 | 8 |
| 9 | 2 | 7 |

**రూ. 1,20,000 బహుమతులు పొందండి!**

(ఎంట్రీఫీజు లేదు)

| | | |
|---|---|---|
| 6 | | |
| | 7 | |
| | | 8 |

మొదటి బహుమతి: రాజ్‌దూత్ మోటార్ సైకిల్, కలర్ టి.వి.
కన్సొలేషన్ బహుమతి: టూ ఇన్ వన్ ట్రాన్సిస్టర్, ఫోటోగ్రాఫిక్ కెమేరా, చీరలు
మ్యూచువల్ బెనిఫిట్ పథకంపై పొందండి.

ఇక్కడ ఇచ్చిన 9 ఖాళీ గళ్ళను 3 నుండి 11 వరకూ సంఖ్యలను ఒక సంఖ్యను ఒకసారే వాడి ఎటుకూడినా 21 వచ్చేట్లు నింపాలి. మీ ఎంట్రీలను 15 రోజులలోగా మాకు అందేట్లు కార్డుపై రాసి పంపాలి. మొదట అందిన 10 ఎంట్రీలకు రిస్ట్‌వాచ్ ఉచితం.

*OMEX INDIA (MH)*
*2128, PREMNAGAR, NEWDELHI - 110 008.*